'ఏయ్ అమ్మాయ్.....నీ పేరేంటి?' బిగ్‌బాస్ కంఠం ఖంగుమని మోగడంతో రాంబాబు ఆలోచనలకు బ్రేకు పడింది.

'రాం....అ..... మణి ....రమణి' తడబడుతూ ఆడగొంతుతో మెల్లగా అన్నాడు.

'డిగ్రీ పూర్తయింది..... ప్రస్తుతం ఖాళీగనే ఉన్నాను' అన్నాడు భయంభయంగా.

'జాకాల్!..... మనపని చేసి పెడ్తుందేమో ఈ అమ్మాయిని అడుగు'

జాకాల్ రాంబాబువైపు చూశాడు.

'చూడు రమణీ ....నీ కెలాగూ ఉద్యోగం లేదంటున్నావ్.....మేమొక పని ఇస్తాం ....చేస్తావా? దానికి ప్రతిఫలంగా నీకు బాగా డబ్బు ఇస్తాం.....'

'ఏం పని?'

'నువ్వు సింగపూర్ వెళ్లి మేము చెప్పిన అడ్రస్‌లోని మనుషుల్ని కలిసి రావాలి!'

'అంతేనా?'

'అంటే అక్కడ నీకు తోడమీద చిన్న ఆపరేషన్‌చేసి విలువైన డైమండ్స్ పెట్టి కుట్టి పంపించేస్తారు. నువ్వు ఇండియాకి వచ్చాక ఆ డైమండ్స్ మేము తీస్కుంటాం. డైమండ్స్ విలువబట్టి నీకిచ్చే రెమ్యునరేషన్ ఉంటుంది. నీకిచ్చే రెమ్యునరేషన్ అయిదువేలు కావొచ్చు. పదికావొచ్చు. పాతికవేలు కూడా కావచ్చు....ఏమంటావ్?.......'

'అంటే మీరు చేసే స్మగ్లింగ్‌కి నన్ను ఉపయోగించుకుంటారన్న మాట!'

'కరెక్ట్.....' అన్నాడు జాకాల్.

రాంబాబు ఆలోచించసాగాడు.

అయితే నగరంలోని స్మగ్లింగ్ ముఠా ఇదేనన్నమాట! పోలీసులకి కావలసిన స్మగ్లింగ్ నాయకుడు ఈ బిగ్‌బాసేనన్నమాట! పోలీసులు అనవసరంగా తనని అనుమానించారే.....

'చెప్పు .... చేస్తావా!' గంభీరంగా అడిగాడు బిగ్‌బాస్.

'మీ పని చేసిపెట్టాక డబ్బు ఇవ్వకుండా మీ రహస్యాలు తెలిశాయని చంపేస్తేనో!.....' ఏదో ఆలోచిస్తున్న రాంబాబు పొరబాటున మగగొంతుతో అన్నాడు.

అక్కడ కలకలం చెలరేగింది .

బిగ్‌బాస్ మండిపడ్డాడు.

'ఎవడ్రా ఆ కూత కూసిందీ...... ఆ అమ్మాయికి లేనిపోని భయం నూరిపోస్తార్రా.....' అంటూ హుూంకరించాడు.

'నేను కాదు బాస్..... ఆ గొంతు నాది కాదు బాస్.....' అంటూ ఒక్కోరౌడీ అన్నాడు భయంభయంగా.

రాంబాబు వాళ్ళ కన్‌ఫ్యూజన్ చూసి తేలికగా ఊపిరి పీల్చుకున్నాడు. అది తన గొంతని అనుకోవడం లేదు ఎవరూ.

'చెప్పు....నీకు మాతో చేయి కలపడం ఇష్టమేనా?' మళ్ళీ రెట్టించి అడిగడు బిగ్‌బాస్.

‘మీ పని అయ్యాక నన్ను చంపేస్తే?.... నన్ను దయచేసి వదిలెయ్యండి .....వేరే ఎవర్నయినా చూస్కోండి .... ’ అన్నాడు రాంబాబు.

‘ఇప్పుడు నిన్ను ఎలా వదుల్తామని అనుకుంటున్నావ్? మా రహస్యాలు తెలిసిన నిన్ను ప్రాణాలతో వదలడమే? జాకాల్.....దీన్ని ఓ గదిలో తాళం వేసి ఉంచడి. రేపు ఉదయంలోగా అంగీకారాన్ని తెలుపకపోతే సఫాచేసి ఊరవతల పారేయండి....హహహ....’

బిగ్‌బాస్ నవ్వుతుండగానే గ్లాస్‌వాల్ వెనుక దట్టంగా పొగలు వ్యాపించాయ్.

జాకాల్, జగ్గూ, వీరూల వంక చూసి కనుసైగ చేశాడు.

జగ్గీ వీరూ రాంబాబు చెరో రెక్కా పట్టుకుని ఒక గదిలోకి తోసి బయటినుండి గడియ వేశారు. గదికి ఒక్క కిటికీగనీ, వెటిలేటర్‌గానీ లేదు. గదంతా చీకటిగా ఉంది.

ఒక గంట గడిచిపోయింది.

అప్పుడు సమయం పన్నెండు గంటలైంది. వాళ్లకి లంచ్ టైం. రౌడీలంతా డైనింగ్‌హాల్‌కి వెళ్ళారు లంచ్ చేయడంకోసం.

‘పద...... మనం కూడా వెళ్దాం......’ అన్నాడు జగ్గూ వీరూవంక చూసి.

వీరూ సిగ్గుపడుతూ నవ్వి గుండుమీద రుద్దుకున్నాడు.

‘నేను రాను....’ అన్నాడు.

‘ఎందుకూ?.....’

వీరూ మరింత సిగ్గుపడుతూ గుండుమీద మరీ ఇదిగ అరచేత్తో రివ్వురివ్వున రుద్దుకున్నాడు.

‘నువ్వెళ్ళు...నేనేమో!......’ అంటూ రాంబాబుని బంధించిన గది వైపు చుసి నాలుకతో పేదాలని తడుపుకున్నాడు.

జగ్గూ ఈలవేసి కన్ను కొట్టాడు.

‘ఏం ....నువ్వొక్కడివేనా?...... పద ఇద్దరం కలిసి ఓపట్టుపడదాం.....పిల్ల పిటపిటలాడ్తుంది.....’ అన్నాడు జగ్గూ కూడా నాలుకతో పెదాలచుట్టూ నాక్కుంటూ.

‘పద .....వాళ్లంత మింగేసి రాకముందే మన పని కానివ్వాలి.....’ అన్నాడు వీరూ గుండుమీద రుద్దుకుంటూ.

ఇద్దరూ గది తలుపులు తెరిచి లోపలికి అడుగుపెట్టారు. తలుపు తెరుచుకోడంతో సన్నగ వెలుతురు రాంబాబు మీద పడింది.

‘ఎవరూ?.....’ అన్నాడు రాంబాబు నేలమీద కూర్చున్న వాడల్లా లేచినిబడుతూ.

‘మేమేనే బుల్‌బుల్...నిన్ను ఇక్కడికి తీసుకొచ్చినవాళ్ళం... అదో మాదిరిగా నవ్వాడు జగ్గూ.

‘ఎందుకొచ్చారూ?.....’ రాంబాబు భయంభయంగా అడిగాడు.

‘మా ముచ్చట తీరుస్తావని.....’ లోపల్నుండి తలుపు గడియ వేస్తూ అన్నాడు వీరూ.

నేనలాంటి వాడిని కాదు .....ఛీ ....నేనలాంటి దాన్ని కాదు.....' అన్నాడు తడబడుతూ భయంభయంగా రాంబాబు.

'ఈ ఒక్కసారికీ ఏం ఫరవాలేదులే బుల్‌బుల్ .....' అన్నాడు జగ్గు మూతి నాక్కుంటూ.

రాంబాబుకి మతిపోయింది.

'ఇదెక్కడి గొడవొచ్చి పడిందిరా నాయనో' అనుకున్నాడు.

జగ్గూ, వీరూ రాంబాబు వైపు బుసలు కొట్టే కోరికతో అడుగులు వేశారు.

### ఫ్రేమ్ - 31

### *రేప్ తప్పింది!*

రాంబాబు భయంభయంగా ఇద్దరివంకా చుశాడు.

'హిహిహుహూహ్హా హ్హో హ్హో హ్హో.....' అంటూ భయంకరంగా నవ్వాడు వీరూ గుండుమీద రుద్దుకుంటూ.

జగ్గూ కంగారు పడ్డాడు.

'నీ నువ్వు మంటెట్టా....మనవాళ్ళు విన్నారంటే ఇక్కడేం జరుగుతుందోనని అందరూ పరుగెత్తుకు వస్తారు. అప్పుడు మనకీ అవకాశం ఉండదు......' అన్నాడు వీరూ వంక కోపంగా చూస్తూ.

వీరూ నాలుక కొరుక్కుని అనక చెంపలేస్కుని 'హ హ హూ హ్హొ హ్హొ హ్హొ ....' అంటూ మనసులోనే నవ్వుకుటూ మరో అడుగుముందుకు వేశాడు.

జగ్గూ నాలుకతో మూతి చుట్టూ నాక్కుంటూ రెండడుగులు ముందుకు వేశాడు.

'ప్లీజ్...నన్నేమీ చెయ్యకండి...నా శీలాన్ని దోచుకోకండి..... పెళ్ళి కావాల్సినదాన్ని.....' వెనక్కి అడుగులు వేస్తూ అన్నాడు రాంబాబు.

'నీ శీలం పోయిందని బయటి వాళ్లకెలా తెలుస్తుంది?.... నీ పెళ్లి మేం చేస్తాంలే బుల్‌బుల్ .....' అన్నాడు జగ్గూ గాటుగా మీసం మెలేసి 'హబ్బా!.....' అని బాధగా అంటూ.

'మరీ అంత హుషారుగా మీసంమెలేస్తే నొప్పెట్టదా ఏం? .....' అన్నాడు వీరూ.

జగ్గూ నాలుక కొరుక్కుని చెంపలేస్కుని మెల్లగ మీసం మెలేస్తు 'ఏమంటావ్ బుల్‌బుల్?' అన్నాడు.

'మా కొర్కె తీరుస్తావా బుల్‌బుల్?' అన్నాడు వీరూ.

'అమ్మో .....వీల్లేదు! .... కుదర్దు..... అయినా ఎలా తీరుస్తాను?' అన్నాడు రాంబాబు.

'నువ్వు మర్యాదగా ఒప్పుకుంటే సరే....లేకపోతే నిన్ను బలవంతం గానైన సరే అనుభవిస్తాం .....హుహూహహహ....హ్హొ హ్హొ హ్హొ .....' అన్నాడు వీరూ.

'నోర్మూయ్....గట్టిగా నవ్వొద్దని అన్నానా?....' జగ్గూ వీరూ మీద విసుక్కున్నాడు.

వీరూ మళ్ళీ నాలుక కొరుక్కుని మనసులోనే పకపకా నవ్వాడు.

ఇద్దరూ మరో అడుగు ముందుకు వేశారు.

'ప్లీజ్....దగ్గరికి రాకండి ....నా మాట నమ్మండి....నేను మీకేమీ ఇవ్వలేను.....' అన్నాడు రాంబాబు కంగారుగా.

'నువ్వు నీ అంతట నువ్వు ఇవ్వలేవని తెల్సు...అందుకే మేమే తీస్కుంటామే బుల్‌బుల్......'

పెదాలు నొక్కుకుంటూ ముందుకు అడుగులు వేయసాగారు ఇద్దరూ.....

రాంబాబు వెనక్కి వెనక్కి అడుగులు వేశాడు.

గోడ అడ్డు వచ్చేసిది. రాంబాబు గోడకి ఆనుకుని ఇద్దరి వంకా భయంగా చూశాడు.

ఇంకా తన పని క్లోజ్!....

వీరూ సింహంలా ముందుకు దూకి రాంబాబు పైట లాగేశాడు.

జగ్గూ రాంబాబు గుండెల వంక కాంక్ష నిండిన కళ్ళతో చూశాడు.

'ఛీ.....పాడు ......ఏంటిది?.....వద్దు.....ప్లీజ్....ఉహూ.....'

కంగారుగ , భయంగా అన్నడు రాంబాబు రెండు చేతుల్తో గుండెల్ని కప్పుకుంటూ.

జగ్గూ హఠాత్తుగా రాంబాబుని రెండు చేతుల్తో వాటేస్కుని రాంబాబు రెండు కాళ్ళ మధ్య తన కాలు పేట్టి మెలేసి వెల్లకితలా నేలమీద పడేశాడు.

రాంబాబు ఠారెత్తిపోయాడు.

వీళ్ళ మొహం మండా.....కాస్త సున్నితంగా పడుకోబెట్టలేరూ....అనుకున్నాడు.

మోకాళ్ల పైకి చెదిరిన చీరను కిందకు లాక్కునే సమయంలో వీరూ ఒక్కసారిగా రాంబాబు మీదికి డైవ్ కొట్టాడు.

అది గమనించిన రాంబాబు మెరుపుల పక్కకి దొర్లాడు.

అంతే!....

వీరూ నేలమీద ధనేల్ మని బోర్లా పడ్డాడు.

'హబ్బా!.....' అంటూ నొసలు మీద చెయ్యి పెట్టి రుద్దుకున్నాడు. అక్కడ నిమ్మకాయసైజులో బొడిపె లేచింది.

'నీ మొహం ...నువ్వే పనిచేసిన ఇంతే!....నేను చూడు!!.....' అంటూ జగ్గూ రాంబాబు మీదికి డైవ్ కొట్టాడు.

జగ్గూ ముందే దూకుతున్నట్టు చెప్పినందువల్ల రాంబాబు ఈసారి ఈ పక్కకి దొర్లాడు.

జగ్గు కూడా బోర్లా నేలకి కరిచాడు.

'హబ్బా!....' అన్నాడు జగ్గూ ముక్కు రుద్దుకుంటూ.

'హిహిహి ....అయిందా పెళ్ళి!?.....

పెద్ద పోటుగాడిలా?......' హేళన చేస్తూ నెత్తిమీద బొడిపెను రుద్దుకున్నాడు వీరూ. జగ్గూకి ఉక్రోషం వచ్చింది. నేలమీదనుండి లేవబోతున్న రాంబాబుని భుజాలు పట్టి వెనక్కి తోశాడు.

రాంబాబు మళ్ళీ వెల్లికితలా నేలమీద పడ్డారు. జగ్గూ మోకాళ్ల మీద ముందుకు వంగి

రాంబాబు తల్లోని పూల్లని వాసన చూస్తూ 'ఆహాహా ......హా.....' అన్నాడు పరవశంగా.

వీరూ మరో స్టెప్ ముందుకు వేశడు. కోరికగా రాంబాబు గుండెల మీద చెయ్యి వేశాడు.

అంతే ..... మరుక్షణం కెవ్వుమని కేకేశాడు వీరూ.

'ఛస్నోర్మ్మయ్ ..... ఎందుకా అరుపు. ఈ అమ్మాయిని నువ్వు రేప్ చేస్తున్నావా లేక ఈ అమ్మాయే నిన్ను రేప్చేస్తుందా?....' కోపంగా అన్నాడు జగ్గూ.

వీరూ చటుక్కున లేచి నిలబడి భయంగా రాంబాబు వైపు చూశాడు.

'ఏమైంది?.....' అడిగాడు జగ్గూ.

'ఈ అమ్మాయి అమ్మాయికాదు...అమ్మాయి వేషంలో ఉన్న అబ్బాయి?' అన్నాడు వీరూ.

జగ్గూ కూడా చటుక్కున లేచి నిలబడ్డాడు.

'ఇంకా ఏం చెయ్యకుండానే నీకెలా తెల్సింది?......'

వీరూ తన చేతిలోని దూది ఉండల్ని చూపించాడు.

జగ్గూ రాంబాబువంక చూశాడు. ఇందాక కొండల్లా ఉన్న గుండెలు ఇప్పుడు హైవేలు సాఫ్గా ఉన్నాయ్.

జగ్గూ వీరూ భయం భయంగా అడుగులు వెనక్కి వేశారు.

వాళ్ల భయాన్ని చూసిన రాంబాబుకి ధైర్యం వచ్చింది.

గభాలున గది తలుపులు తీస్కుని బయటికి పరుగెత్తాడు.

జగ్గూ, వీరూలకి కొన్ని క్షణాలదాకా నోటమ్మట మాట రాలేదు.

'ఇంతకీ వీడు ఎవడంటావ్?......' జగ్గూ మెల్లగా తేరుకుంటూ అన్నాడు.

'పోలీసు డిపార్ట్మెంటువాడేమో.....మన రహస్యాలు కనుక్కోడానికి ఆడవేషం వేస్కున్నాడేమో!!' అన్నాడు వీరూ.

'హమ్మో!.....ఇప్పుడెలా? బాస్కి తెలుస్తే మన పీకలు ఎగిరి పోతాయ్!!.......' అన్నాడు జగ్గూ భయంగా గుండెల మీద చేతులు వేసుక్కుంటూ.

అంతలోనే జగ్గూకి ఒక ఆలోచన వచ్చింది. సంతోషంతో కేక పెట్టాడు.

'వాడు పోలీస్ డిపార్టుమెంట్ నుండి వచ్చినవాడుకాదు. ఎందుకంటే ఆడవేషం వేస్కుని మన వెంటబడి వాడేమీ మనల్ని బుట్టలో వేస్కునే ప్రయత్నం చెయ్యలేదు. మనమే వాడిని బలవంతంగా ఇక్కడికి మోసుకొచ్చాం....'

'అవుననుకో......కానీ వాడికి మన రహస్య స్థావరం గురించి తెలిసిందిగా...... వాడు ఇక్కడ జరిగినదంత వాళ్లకీ వీళ్లకి చెప్తే అది ఆ నోటా ఈ నోటా పోలీసుల చెవిని పడొచ్చు కదా!.....' అన్నాడు వీరూ.

వీరూ అన్న మాటలకి జగ్గు గుండెల్లో రాయి పడింది.

'పద......మనం వాడిని వెంటనే పట్టుకోవాలి!.....' కంగారుగా అన్నాడు జగ్గూ.

ఇద్దరూ బయటికి పరుగెత్తి అన్ని వీధుల్లో వెతికారు.

ఎక్కడా వాళ్లకి రాంబాబు జాడ కనిపించలేదు.

వాళ్ళు డెన్‌కి తిరిగివచ్చేసరికి అక్కడంతా గందరగోళంగా ఉంది. స్మగ్లింగ్‌కి ఉపయోగించుకోవాలని అనుకున్న అమ్మాయి తప్పించుకుని పారిపోయిందని అందరికీ తెలిసిపోయింది.

'అవునా ....నిజ్జంగానా? అరెరె....మాకూ తెలీదే మేమిప్పుడే సిగరెట్లు కాల్చుకోడానికి బయటికి వెళ్లాం......ఇంతకీ ఎల తప్పించుకుందీ? ఆ గది తలుపులు ఎవరు తెరిచారూ?' అమాయకంగా ఏమీ ఎరగనట్టు ఇద్దరూ అడిగారు వాళ్లని.

ఆ అమ్మాయి తప్పించుకుని పోయినందుకు బిగ్‌బాస్ అందరిమీదా మండిపడ్డాడు.

## *సరోజ చెప్పిన రహస్యం*

సరోజ ఆందోళనగా చేతి వాచి వంక చూసింది.

టైము పన్నెండున్నర దాటింది.

అప్పటికి రెండు గంటల క్రితం రాంబాబుని ఆ ఇంట్లోకి గూండాలు తీసుకెళ్ళారు. ఇంతసేపూ లోపల వాళ్ళు ఏం చేస్తున్నట్లూ?.... ఈ రెండు గంటల్లో ఆ ఇంట్లోంచి బయటికి ఎవరూ రాలేదు.

మళ్లీ రాంబాబుని ఆ గూండాలు బయటికి తీసుకొస్తారేమోనని ఎదురు చూస్తుంది సరోజ.

టైము గడుస్తున్నకొద్దీ ఆమెకి ఆందోళనగా ఉంది.

పార్కులో జగ్గూ, వీరూలు రాంబాబుని కిడాప్ చేశాక వాళ్ళ కారుని ఫాలో అవుతూ అక్కడికి వచ్చింది సరోజ.

గాంధీనరగ్‌లోని ఆ ఇంటిముందు వాళ్ల కారు ఆగగానే సరోజ సందు మొదట్లో తన కారు ఆపింది. ఆ ఇల్లు వెనకసుందులోనే నీలిమ వాళ్ల ఇల్లు ఉన్నది!

అప్పటినుండీ ఓపికగా ఎదురుచూడసాగింది సరోజ. రేండు గంటలు గడిచేసరికి ఆమెకు అనుమానం వచ్చింది.

రాంబాబుకి ఏమైనా ప్రమాదం వాటిల్లలేదు కదా?.....

ఈ ఆలోచనతో ఆమెకి ఒళ్లంతా చెయటలు పట్టాయ్.

ఇప్పుడేం చెయ్యాలి?..... పోనీ పోలీసుల్ని ఇక్కడకి తీసుకువస్తే?.....

పోలీసులు వస్తే వాళ్లు రౌడీ బారినుండి రాంబాబుని రక్షిస్తారుగానీ రాంబాబు పోలీసుల బారి పడ్తాడు.

రాంబాబుకి శిక్ష పడ్తుంది..... మరెలా .....

పోనీ వెనక వీధిలోని రంగనాధరావు దగ్గరికి వెళ్ళి హెల్ప్ కోరితేనో?....

రంగనాధరావు ఈ టైములో ఇంట్లో ఉండకపోవచ్చు. బ్యాంకుకి వెళ్లి ఉంటాడు. ఒక వేళ ఉన్నాకూడా తన భార్యని హత్య చేశాడని నమ్ముతున్న రాంబాబుని రక్షించడానికి ఒప్పుకుంటాడా?